

3 మం త్రులకు ఆహ్వానం


# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం । 19 । అక్టోబరు । 2025 పేజీలు 5




# బంద్ సక్సెస్

కథనాలు లోపలి పేజీల్లో

# కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియల్లో ఐజీపీ, సీపీ



పాడె మోసిన ఉన్నతాధికారులు



5

# బీసీ జేఏసీ బంద్ విజయవంతం

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 18. (ప్రజాజ్యోతి)
42 శాతం రిజర్వేషన్లు రక్షించుకోవడమే ధ్యేయంగా బీసీ జేఏసీ పిలుపు నేపథ్యంలో బంద్ కార్యక్రమం కామారెడ్డి జిల్లా కేంద్రంలో విజయవంతంగా పూర్తి అయింది.
ఉదయం 4 గంటలకే బీసీ సంఘం నాయకులు, అఖిల పక్ష పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బస్సులు బయటికి వెళ్లకుండ అడ్డుగా కూర్చొని, బస్ డిపో నుండి ఒక్క బస్ కూడా బయటికి వెళ్లకుండా చేసి బంద్ విజయవంతం చేశారు. జిల్లా కేంద్రం మొత్తం విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య, రవాణా, పెట్రోల్ బంక్ లు, సినిమా హాళ్లు, హొటళ్లు పూర్తిగా బంద్ పాటించాయని పేర్కొన్నారు. అనంతరం 100 మందితో బైక్ ర్యాలీగా వెళ్లి పట్టణం మొత్తం తిరుగుతూ గవర్నమెంట్ విద్యాసంస్థలు బంద్ చేయించారు. బైక్ ర్యాలీ దేవునిపల్లి, నిజాంసాగర్ చౌరస్తా, రైల్వే స్టేషన్, ధర్మశాల, ఇందిరానగర్, గంజ్, జీపీఎన్, తిలక్ రోడ్డు మీదుగా, నిజాంసాగర్ చౌరస్తా, బస్టాప్ వరకు చేరుకున్నారు. బస్టాప్ నుండి ర్యాలీ గా నడుచుకుంటూ వెళ్లి నిజాంసాగర్ చౌరస్తా వద్ద గంట పాటు మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేస్తే 6 శాతం ఉన్న అగ్రవర్ణాలు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పొంది కూడా ఓర్వలేక బీసీ రిజర్వేషన్లు అడ్డుతగులుతూ పిటిషన్ వేశారని, రెడ్డి జాగృతి పేరుతో బీసీలకు నోటికాడి ముద్ద లాక్కున్న అహంకారపూరితమైన అగ్రవర్ణాల నాయకుల భరతం పడతామని, రాబోవు రోజుల్లో రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. బీసీ రాజ్యాధికారమే ధ్యేయంగా భవిష్యత్తు కార్యాచరణ చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లే ధ్యేయంగా పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ, అఖిలపక్ష రాజకీయ పార్టీ, బహుజన, ప్రజా సంఘాల నాయకులు నీల నాగరాజు, కుంబాల లక్ష్మణ్ యాదవ్, సాప శివరాములు, పండ్ల రాజు, కుంబాల రవి, ప్రభాకర్ రెడ్డి, కైలాస్ శ్రీనివాస్, మామిండ్ల అంజయ్య, వేణుగోపాల్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, గైని శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ నారాయణ, కన్నయ్య, చింతల శంకర్, గణేష్ నాయక్, చాట్ల రాజేశ్వర్, కన్నయ్య, మార్కంటి భూమన్న, కొత్తపల్లి మల్లన్న, సిద్ధిరాములు, చంద్రశేఖర్, నాగరాజ్ గౌడ్, గోవర్ధన్, బాను, మల్లేష్ యాదవ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.






## రాజంపేట బంద్ సంపూర్ణం

రాజంపేట, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)
రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల ఐక్యవేదిక, అఖిలపక్ష నాయకులు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు రాజంపేట మండల కేంద్రంలో శనివారం బంద్ విజయవంతంగా జరిగింది. స్థానికంగా వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేయగా, బీసీ సంఘ నాయకులు ర్యాలీ నిర్వహించి "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి" అంటూ నినాదాలు చేశారు. బంద్ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా కొనసాగింది.

## మెగా రక్తదానశిబిరానికి స్పందన

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 18. (ప్రజాజ్యోతి)
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మత్స్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రక్తదానంలో పాల్గొంటే, అత్యవసర పరిస్థితుల్లో ఎన్నో ప్రాణాలను కాపాడగలము" అని ప్రజలను రక్తదానాని కి . రక్తదానం ఒక గొప్ప మానవతా కర్తవ్యమేకాక, సమాజంలో సానుభూతి మరియు ఐక్యతకు చిహ్నం. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది యువతను, ప్రజలను స్ఫూర్తిపరుస్తాయి. జిల్లాలో ప్రతి వ్యక్తి రక్తదానం చేయగలిగితే, ఏ ఒక్క రోగి రక్తం కోసం ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి. శ్రీపతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ యం. రాజన్న, వైస్ ఛైర్మన్ ఏ. నాగరాజు గౌడ్, జిల్లా కరస్పాండెంట్ డా. పి.వి. నర్సింహా, మత్స్య శాఖ సిబ్బంది, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 40 మంది ఉత్సాహంగా రక్తదానం చేశారు. యెల్లారెడ్డి మండలం భిక్నూర్ గ్రామానికి చెందిన మత్స్యకారులు కూడా పాల్గొనడం విశేషం. జిల్లావ్యాప్తంగా ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన చూపడం వలన రక్త యూనిట్ల సేకరణ గణనీయంగా జరిగింది. జిల్లా మత్స్యకార అధికారి పి. శ్రీపతి , రెడ్ క్రాస్ సొసైటీ తరపున కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరం సామాజిక సేవా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.



## నిద్రపోతున్న నిఘా నేత్రాలు



రాజంపేట, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నెలలుగా పనిచేయకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో పోలీసులు భద్రతా చర్యల భాగంగా సీసీ కెమెరాలను అమర్చినప్పటికీ, అవి నిర్వీర్యంగా మారడంతో నిఘా వ్యవస్థ దెబ్బతింది. పోలీసు అధికారులు "ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసుల పనిని చేస్తుంది" అని చెప్పినా, రాజంపేటలో అమర్చిన కెమెరాలు నిర్వీర్యమైపోవడం నేర నియంత్రణలో లోటుపాట్లు తెచ్చిపెడుతోంది. బస్‌స్టాండ్, మార్కెట్, పరిసరాల్లో కూడా సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి కెమెరాలను సక్రమంగా పనిచేయేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ ఉద్యోగుల పొలంబాట

గాంధారి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. డి.ఇ విజయ సారధి, ఏ.డి.ఇ మల్లేశం ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది గ్రామంలో వంగిన 11 కె.వి విద్యుత్ పోల్, వదులుగా ఉన్న తీగలను సరిచేశారు. ఈ సందర్భంగా ఏ.ఈ లక్ష్మయ్య మాట్లాడుతూ ం "విద్యుత్ వినియోగదారులు తమ బోరుబావుల వద్ద తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలి. ఏవైనా విద్యుత్ సమస్యలు ఎదురైతే సొంతంగా నిర్ణయాలు తీసుకోకుండా సంబంధిత విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలి. విద్యుత్‌ను పొదుపుగా వాడితే భావితరాలకు కూడా మిగులు విద్యుత్తు ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్.ఐ రాజారెడ్డి, విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బందు ప్రశాంతం

మాచారెడ్డి అక్టోబర్ 18. (ప్రజాజ్యోతి) బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు స్థానిక నియోజకవర్గ ఇంచార్జి గంపగోవర్ధన్ మాజీ శాసనసభ్యులు సూచనల మేరకు శనివారం మాచారెడ్డి మండల కేంద్రం గజ్యానాయక్ తండా ఎక్స్ రోడ్ లోని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేయగా మండల పార్టీ అధ్యక్షులు పగడాల బాలచంద్రం మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాట ఇచ్చినప్రకారంగా తక్షణమే బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లాలని డిమాడ్ చేయటం జరిగింది. ఇట్టి బందుకు బిఆర్ఎస్ పార్టీ సపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బందులో మండలం లోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.




## ప్రశాంతంగా బీసీ బంద్

గాంధారి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బీసీ బంద్ ప్రశాంతంగా సాగింది. బంద్‌కు ఒక రోజు ముందుగానే అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సంఘాలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించనున్నట్లు ప్రకటించడంతో, పట్టణమంతా శాంతియుత వాతావరణం నెలకొంది. ఉదయాన్నే బీసీ సంక్షేమ సంఘం నాయకులు నినాదాలు చేస్తూ పట్టణ వీధుల గుండా ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి విద్యార్థులను తరగతి గదులనుండి పంపించారు. బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. కాంగ్రెస్, బి.ఆర్.ఎస్., బీజేపీ పార్టీ నాయకులు బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నేరెళ్ళ సంతోష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి పత్తి రవి, రాకేష్, పట్టణ అధ్యక్షుడు తూర్పు సందీప్, ఉపాధ్యక్షుడు సామల రాజు, కార్యదర్శి మోతిలాల్, తాటి పాముల శివ, యూత్ మండల అధ్యక్షుడు నితిన్, ఉపాధ్యక్షుడు నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూర్పు రాజులు, సాయికుమార్, బండారి పరమేష్, ఆకుల లక్ష్మణ్, శ్రీనివాస్, కామెల్లి బాలరాజ్, లైన్ రమేష్, మమ్మాయి సంజీవ్, సంగని బాబా, గాండ్ల లక్ష్మణ్, బి.ఆర్.ఎస్. నాయకులు రెడ్డి రాజులు, సాయిలు, బీజేపీ నాయకులు మధుసూదన్ రావ్, విడిసి చైర్మన్ స్వామి, ఆకుల బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



# అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో

నాగిరెడ్డిపేట్,అక్టోబర్18(ప్రజాజ్యోతి):
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంఘాల పిలుపు మేరకు అఖిల పక్షం ఆధ్వర్యంలో శనివారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.మండల కేంద్రంలోని వ్యాపార సంస్థలు,ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనగా, ప్రభుత్వ పాఠశాలలను బీసీ సంఘాల నాయకులు మూసివేశారు.దింతో బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ నాగిరెడ్డిపేట్ లోప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



### ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి

నాగిరెడ్డిపేట్,అక్టోబర్18(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ నాగిరెడ్డిపేట్ మండల ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ శ్రీనివాస్ రావు కు వినతిపత్రం అందజేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అలాగే ముఖ్య%శీ%గా ముదిరాజుల కులాన్ని బీసీ డి గ్రూపు నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాలయ్య,నాయకులు దివిటి రాజదాస్,గుర్రాల సిద్దయ్య,బోయిని బాలయ్య,సత్యబోయిన నారాయణ,గంపల వెంకయ్య ,బాసారం గోపాల్, యాదగిరి, కిష్టయ్య,సంతోష్,బెస్త సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన భిక్కనూరు ముదిరాజ్ సంఘం సభ్యులు

ఎల్లారెడ్డి, అక్టోబర్ - 18 (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మత్స్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మత్స్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో సుమారు 20 మందికి పైగా పాల్గొని రక్తదానం చేసినట్లు వారు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన సభ్యులకు మత్స్యశాఖ అధికారి ప్రశంసా పత్రాలను అందజేశారు. రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు, మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రులకు ఆహ్వానం

ఎల్లారెడ్డి, అక్టోబర్ -18 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఈనెల 24న శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని %-% చింతల పోచమ్మ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, సీతక్క,వాకిటి శ్రీహరి లకు ఆహ్వాన పత్రికను శనివారం ఎల్లారెడ్డి గౌడ సంఘం కులస్తులు అందజేశారు. శనివారం హైదరాబాదులోని పొన్నం ప్రభాకర్ నివాసంలో కలిసి మంత్రులకు ఆలయ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపనతో పాటు బ్రాహ్మణ పురోహితులతో పూజా కార్యక్రమాలు, ఎల్లమ్మ తల్లి బోనాలు, పోతరాజుల విన్యాసాలు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.





## బంధు ప్రశాంతం

స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపార, వాణిజ్య సంఘాలు
బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 18
బీబీపేట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం బీసీ బంద్ ప్రశాంతంగా సాగింది. బంద్‌కు ఒక రోజు ముందుగానే అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సంఘాలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని ప్రకటించడంతో, మండలం అంతా శాంతియుత వాతావరణం నెలకొంది. ఉదయాన్నే బీసీ సంక్షేమ సంఘం నాయకులు నినాదాలు చేస్తూ పట్టణ వీధుల గుండా ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం గాంధీ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు.బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా మండల బిసి అఖిలపక్ష కన్వీనర్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బి.ఆర్.ఎస్., బీజేపీ పార్టీ నాయకులు బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలిపారు.



## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు పెట్ సంగం విద్యార్థిని సృజన ఎంపిక



గాంధారి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని పెట్ సంగం గ్రామానికి గర్వకారణంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సృజన రాష్ట్ర స్థాయి ఎస్జీఫ్ అండర్-17 వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఈ విషయాన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ వెల్లడించారు.ఈ నెల 14న కామారెడ్డి డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్-కామారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో సృజన అద్భుత ప్రదర్శనతో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.ఈ నెల 18 నుండి మహబూబ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి జిల్లా తరపున సృజన ప్రాతినిధ్యం వహించనుంది.రాష్ట్ర స్థాయికి ఎంపికైన సృజనను ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందించారు.

## న్యాయవాది కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

గాంధారి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రానికి చెందిన న్యాయవాది సుదీర్ కుమార్ ఇటీవలి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ శనివారం రోజు న్యాయవాది సుదీర్ కుమార్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు జగ్గన్నాథం, వెంకటరమిరెడ్డి, రాజా తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సై కి సన్మానం

రామారెడ్డి అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)
రామారెడ్డి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి. రాజశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన రామారెడ్డి ఆటో యూనియన్ సభ్యులు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలింపు , 9 ట్రాక్టర్లు సీజ్

రాజంపేట, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల పరిధిలోని పెద్దయిపల్లి గ్రామ శివారులో గుట్ట ప్రాంతం నుండి అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై పోలీసులు శనివారం ఉదయం దాడులు నిర్వహించారు. సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న రాజంపేట ఎస్ఐ రాజు, సిబ్బందితో కలిసి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్రమంగా మొరం తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను సీజ్ చేసి, సంబంధిత వారిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా గుట్టల నుండి మొరం, మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నవారికి ఈ చర్య గట్టి హెచ్చరికగా మారింది. స్థానికులు మాత్రం అధికారులు తరచుగా ఇలాంటి తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.





## బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కేంద్ర ప్రభుత్వమే

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 18. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం జరిగిన రాష్ట్రవ్యాప్త బందులో సిపిఎం నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కేంద్ర బిజెపి ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వం జీవోను తీసుకొచ్చి గవర్నర్కు పంపిన గాని పక్కన పెట్టడం బిజెపి పని అని అన్నారు అదేవిధంగా పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాల్సిన బాధ్యత బిజెపి ప్రభుత్వం మీద ఉన్నాకాని అక్కడ చేర్చకుండా నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణలో మాత్రం బీసీలకు సపోర్ట్ చేస్తూ బందులో పాల్గొనడం శోచనీయమని అన్నారు బీసీల పట్ల బిజెపి ద్వంద వైఖరి అవలంబిస్తూ మోసం చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ ప్రకారం ఓసీలకు 10 శాతం రిజర్వేషన్లు ఉన్నా కానీ కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి మళ్లీ ఓసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మాట్లాడుతున్నాడని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎవరికి వర్తిస్తాయో కూడా ఎమ్మెల్యే కి తెలవకపోవడం అలాంటి వ్యక్తిని కామారెడ్డి ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. అలాగే కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బీసీలను అవమాన పరుస్తూ రిజర్వేషన్లు ఇచ్చేది లేదు ఒక్క తెలంగాణలో ఇస్తే దేశమంతా అడుగుతారు అని మాట్లాడడం సిగ్గుచేటనే విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్ జిల్లా కమిటీ సభ్యులు ముదా%శీ% అరుణ్ నాయకులు నాయకులు మోహన్ సత్యం మంద శీను దశరథ్ రాహుల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా బీసీ బంద్

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 18. (ప్రజాజ్యోతి)
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ప్రధాన డిమాండ్ తో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన కామారెడ్డి బంద్ శనివారం ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం 5 గంటలకే జేఏసీ నాయకులు బస్టాండ్ ముందు భైఠాయించారు. బస్టాండ్ నుంచి బస్సులు బయటకు రాకుండా ఒకవైపు కుర్చీలు అడ్డుపెట్టి మరోవైపు జేఏసీ నాయకులు కూర్చున్నారు. దాంతో ఇతర ప్రాంతాలకు వెళ్లాలనుకున్న ప్రజలు బస్టాండ్ లోనే ఉండిపోయారు. బస్సులు బయటకు వెళ్లకపోవడంతో ప్రైవేట్ వాహనాలు బస్టాండ్ ఎదుట క్యూకట్టాయి. సాధారణ ఛార్జీ కంటే అదనంగా వసూలు చేస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నారు.







మరోవైపు బంద్ సందర్భంగా వైద్యసేవలు మినహా వ్యాపార, వాణిజ్య వర్గాలు, ఇతర దుకాణాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. దాంతో కామారెడ్డి పట్టణమంతా నిర్మానుష్యంగా మారింది. బంద్ను పురస్కరించుకుని జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు కొత్త బస్టాండ్ నుంచి నిజాంసాగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. 'మేమెంతో మాకంత.. బీసీ మేలుకో.. రాష్ట్రాన్ని ఏలుకో' అంటూ నినాదాలు చేశారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# తాగు నీరు, మురికి కాలువలు సమస్యలు లేకుండా చూడాలి

## ఎమ్మెల్యే మదన్ మోహన్



ఎల్లారెడ్డి, అక్టోబర్ -18 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మదన్ మోహన్. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ తో కలిసి ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యతను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు వంటి నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే రీ-వర్క్ చేయించి బాధ్యత వహింపజేస్తామని తెలిపారు.సమావేశంలో మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం, శానిటేషన్ సమస్యలు, పనుల పురోగతి వంటి అంశాలు చర్చించబడ్డాయి. ఎల్లారెడ్డి బస్టాండ్ పరిసరాల్లో శానిటేషన్ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకున్నట్లు గుర్తించి, సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుభ్రత పనులను సకాలంలో, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులపై కూడా సమీక్ష నిర్వహించారు. పనుల ఆలస్యానికి కారణమైన అంశాలను అధికారులతో చర్చించి, తక్షణమే వాటిని పరిష్కరించాలన్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు.ఇప్పటికే ప్రారంభించిన అన్ని అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ మున్సిపల్ వినోద్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ సంపూర్ణం

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా



ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 18
ఇందల్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పన కొరకు తలపెట్టిన బీసీ బందును విజయవంతం చేశారు. మండల కేంద్రంలో బీసీ బిల్లుకు బిసి బిల్లును వెంటనే ఆమోదింప చేయాలని బిజెపి పార్టీ ఇన్సులకు న్యాయం చేయాలని మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న ఎస్ఐ సందీప్ సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా చేస్తున్న వారిని సముదాయించి ధర్నాను విరమింప చేశారు. బీసీ బంద్ ధర్నాకు వివిద గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంపూర్ణ మద్దతును తెలిపారు.అనంతరం బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు ఇమ్మడి గోపి మాట్లాడుతూ బిసి 42 శాతం రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగబద్ధంగా అమలు చేసి తీరాల్సిందేనని బీసి సంఘం రాష్ట్ర నాయకులు ఇమ్మడి గోపి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లు అసెంబ్లీలో బిల్లు పెట్టించడానికి ప్రత్యేక కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ను కొట్టేసిన నేపథ్యంలో బీసీలు రగిలిపోతున్నారన్నారు.
బిజెపి ఎంపీలు,నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బీసీల కొరకు ఎందుకు కొట్లాడటం లేదన్నారు. తెలంగాణలో బీసీ ఎంపీలందరూ ప్రధాని నరేంద్ర మోడీని కలిసి గవర్నర్ వద్ద ఉన్న బిల్లును ఆమోదింప చేసేలా ప్రయత్నం చేయాలని అన్నారు.బీసీల ఓట్లతో గెలిచిన మిమ్మల్ని బీసీ బిడ్డలు గమనిస్తున్నారన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజులలో బీసీ బిడ్డలే తమకు తగిన గుణపాఠం చెప్తారన్నారు. నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ బిసి బిల్లు పట్ల అమలుకు ఎలాంటి ప్రయత్నం చేయకుండా, బీసీలను మోసం చేస్తున్నారన్నారు. బీసీ రిజర్వేషన్లు జీవో నెంబర్ 9ని వెంటనే గవర్నర్ వద్ద ఉన్న బిల్లును ఆమోదింప చేసేలా తెలంగాణ ఎంపీలు ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మోచ్చే గోపాల్,రాజు, మల్లేష్ రోహిత్ గౌడ్,కర్ణాకర్ శ్రీనివాస్ బైరయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష పార్టీల ర్యాలీ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కొరకే తలపెట్టిన బీసీ బందు కార్యక్రమంలో బిజెపి టీఆర్ఎస్ పార్టీలు పార్టీల నాయకులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే 42% బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆటంకం కల్పిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి బీసీలకు న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాయమాటలు చెప్పి బీసీ బిడ్డలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, నా ఇది రాజన్న,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిలివేరి గంగాదాస్,సీనియర్ నాయకులు పాశంకుమార్,రఘు, మాజీ ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, బైరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 18 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 16వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. అనంతరం డిఆర్డిఓ సాయి గౌడ్ మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్లు సరైన పద్ధతిలో పనులు నడిపించాలి అక్రమాలకు తావు లేకుండా చూడాలని వారిని హెచ్చరించారు. చిన్న చిన్న పొరపాట్లను మళ్లీ ఆడిటి వరకు సరి చేసుకోవాలని హెచ్చరించారు. పంచాయతీ సెక్రెటరీలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సిరికొండ మండలంలో 30 వేల మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశం నర్సరీలో ఉన్న మొక్కలను నాటాలని సెక్రటరీలకు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సాయి గౌడ్, అంబుడ్స్ మెన్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ విజిలెన్స్ నారాయణ, ఎస్ ఆర్ పి బాలు, ఆధ్వర్యంలో 30 గ్రామ పంచాయతీల పని దినాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి, ఏపీవో రాజశేఖర్ టెక్నీషియన్లు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి మాజీ ఎంపిటిసి మృతి



ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 18
ఇందల్వాయి మండల పరిధిలోని తిర్మాన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జంగిడి లక్ష్మి పది రోజుల క్రితం పురుగుల మందు తాగడంతో ఆమె ప్రావర్థనను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక నిజామాబాద్ ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.గత రెండు రోజులుగా చికిత్స పొందుతున్న మాజీ ఎంపీటీసీ జంగిడి లక్ష్మి శనివారం అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందిందని ఎస్సై సందీప్ తెలిపారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 18
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లులకు,పిల్లల శారీరక మానసిక అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిల్లలలో వచ్చే ప్రవర్తనా మార్పులు, వాటిని ఏవిధంగా సరిదిద్దాలి అనే విషయాలపై గ్రామంలోని కళ్యాణ పండపం లో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీమతి స్వామి సులోచన,%ణవీజు% విద్యార్థుల తల్లులతో మరియు విద్యార్థులతో మాట్లాడి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ చంద్రశేఖర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పూదరి శ్యామల, గ్రామ విద్యాకమిటీ సభ్యులు మరియు సుమారు 200 మంది విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు

## కమ్మర్ పల్లి లో అర్ ఎస్ ఎస్ ర్యాలీ.

కమ్మర్ పల్లి అక్టోబర్ 18,ప్రజా జ్యోతి.
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కమ్మర్ పల్లి శాఖ ఆధ్వర్యంలో కమ్మర్ పల్లి ఖండ పద సంచలన్ కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మంది స్వయంసేవకులు పూర్తి గణవేష్ తో పాల్గొన్నారు.. సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్యక్రమం చేయడం జరిగింది.. హిందువుల ఐక్యత కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మరియాల నాగభూషణం, ఉట్నూర్ రాజశేఖర్, పేట గంగారెడ్డి, రుద్ర మదుసుధన్, పసుపుల వినీత్, రవిచంద్ర వర్మ, భోగ రామస్వామి, గుండోజీ శ్రీకాంత్, బోండ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఇళ్ళ పన్నులు వసూళ్లు

కమ్మర్ పల్లి అక్టోబర్ 18,ప్రజా జ్యోతి.
కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామం లో శనివారం రోజున గ్రామ కార్యదర్శి కే. సంధ్య అధ్యర్యంలో ఇళ్ళ టాక్సీ లు వసూళ్ల చేశారు. గ్రామ ప్రజలు సకాలం లో టాక్సీలు చెల్లించి గ్రామ అభివృద్ధి కృషి చేయాలని ఆమె కోరారు. టాక్సీలు చెల్లిస్తే గ్రామానికి మంచి పేరు వస్తుంది అన్నారు. గ్రామస్తులు బకాలు లేకుండా చూడాలన్నారు.

## బీసీ బంద్‌కు బిఆర్ఎస్ మద్దతు

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 18
ఇందల్వాయి మండల కేంద్రంలోని బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని మాజీ ఎంపీటీసీలు మారంపల్లి సుధాకర్, చింతల దాస్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న అధికార కాంగ్రెస్ పార్టీ,బిజెపి నేతలు,తీరు చూస్తుంటే నోటితో మాట్లాడుతూ నొసలితో వెక్కిరిస్తున్నట్టు కనబడుతుందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో బిజెపి ఎంపీలు 8 మంది ఉన్న పార్లమెంటులో బీసీల పక్షాన బీసీ రిజర్వేషన్ల కోసం నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీ బిల్లును గవర్నర్ ఆమోదానికి పంపగా ఒత్తిడికి తెరవెనుక బిజెపి ఒత్తిడికి తలొగ్గిన గవర్నర్ ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తూ తీరని అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోర్టుల చుట్టూ తిరగకుండా అఖిలపక్ష నాయకులను ఏకం చేసి ఢిల్లీలో ప్రధానమంత్రి దగ్గరికి తీసుకెళ్ళి బీసీ రిజర్వేషన్లను సాధించే దిశ గా ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## షేక్ రియాజ్ ఆచూకీ తెలిపిన వారికి 50వేలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 18 (ప్రజాజ్యోతి)
నిజామాబాద్ జిల్లా అహ్మద్ పురాణ కాలనీకి చెందిన షేక్ రియాజ్ ఈయన దొంగతనం దోపిడీ మరియు హత్య నేరాలలో నిందితుడు. ఇతని సమాచారం తెలిసినవారు వెంటనే 100 డైల్, సెల్ నెంబర్ 8712659793, 871265977, నెంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ రేట్ నుండి ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.






## కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియల్లో ఐజీపీ, సీపీ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 18 (ప్రజా జ్యోతి)



నిజామాబాద్‌లో హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ఈ. ప్రమోద్ చివరి యాత్ర పోలీస్ శాఖ లాంఛనాల మధ్య శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నార్త్ తెలంగాణ ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రమోద్ మృతదేహాన్ని టౌన్ 3 పరిధిలోని న్యూ బ్యాంక్ కాలనీలో అంత్యక్రియల స్థలానికి తీసుకువెళ్ళి, పోలీసులు గార్డ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. అధికార లాంఛనాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొని కన్నీటి నివాళులు అర్పించారు. అనంతరం ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ప్రమోద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. "ప్రమోద్ తన విధి నిర్వర్తనలో వీరమరణం పొందాడు. ప్రమోద్ త్యాగం పోలీస్ శాఖకు గౌరవాన్ని తెచ్చింది, ప్రమోద్ వంటి కర్తవ్యనిష్ఠులైన పోలీసు సిబ్బంది త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేము అని అతని సేవలను గుర్తుంచుకుంటాం" అని ఉన్నతాధికారులు అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు

రాజకీయ పార్టీలకు అతీతంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే
నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 18 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఒకే రోజు 1500 ల సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులపై సంతకాలు చేశారు. నియోజకవర్గ ప్రజల క్షేమం కొరకు, ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు ఆనారోగ్య సమస్యల వల్ల ప్రైవేటు ఆసుపత్రిల్లో చూయించుకొని బిల్లు చెల్లించిన తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎమ్మెల్యే భూపతి రెడ్డి వద్ద దరఖాస్తు చేసుకోవడం జరుగుతున్నది. రికార్డు స్థాయిలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు వస్తున్నాయి. రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రజలకు కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను స్వీకరించి, వేను వెంటనే హైదరాబాదులోని సచివాలయానికి పంపడం జరుగుతుంది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రాగానే మండలాల గ్రామాల వారీగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అందజేస్తున్నారు.